www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం, 23 నవంబర్ 2023 పేజీలు : 10

## పోలింగ్ నిర్వహణకు సన్నద్ధం..!

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- నవంబర్ 27 నాటికి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి
- ఇంటి వద్ద నుంచి ఓటు స్వీకరించే ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేస్తాం
- భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



వివరాలు 2లో

## ధరణి రద్దు చేస్తామంటే వైకుంఠపాళీ ఆటలో..

# పెద్ద పాము మింగినట్టే..

- ఉమ్మడి ఖమ్మం జిల్లాను వజ్రం, బంగారంలా తయారు చేస్తాం..
- మదన్‌లాల్‌ను చూపించండి..
- సీతారామ ప్రాజెక్టుతో సస్యశ్యామలంగా మారనున్న ఉమ్మడి జిల్లా..
- అడిగిన వెంటనే సాగర్ జలాలతో వైరా రిజర్వాని నింపాం..
- పోడు పట్టాలు ఇచ్చాం..కేసులు వేత్తి వేశం..
- తుమ్మల, పొంగిలేటిపై కేసీఆర్ ఫైర్..
- ఓటుతో నోట్ల కట్ల ఆసాములకు బుద్ధి చెప్పాలి..
- అసెంబ్లీ గేటు తాకనీయ పోవడానికి వాడెవడు..
- వైరా ప్రజా ఆశీర్వాద సభ లో ముఖ్యమంత్రి కేసీఆర్..

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు పరిష్కారం చూపిన ధరణి వెబ్సైట్ను మూసేస్తామంటే వైకుంఠపాళీ ఆటలో పెద్ద పామును మింగినట్టేనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు, వైరా మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో జాతీయ రహదారి పక్కన మంగళవారం మధ్యాహ్నం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు.

- ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్)



2లో





## దారిద్ర్యానికి నేస్తం..

# హస్తం..

- కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా..?
- కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరెంట్ కష్టాలు..
- కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులు తప్పవు..
- కాంగ్రెస్, బిజెపిలకు ఓటేస్తే ఢిల్లీదే పెత్తనం
- ములుకనూరు రోడ్ షోలో మంత్రి కేటీఆర్

**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** ఢిల్లీ చేతిలో మన జుట్టు పెట్టవద్దని, కాంగ్రెస్, బిజెపిలకు ఓట్లు వేస్తే ఢిల్లీయే పెత్తనం చెలాయిస్తుందని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కు 11 సార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని చావగొట్టిందని, ఆ పార్టీకి ఓటేస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయని 50 ఏళ్లు వెనక్కి పోతామని అన్నారు. దారిద్ర్యానికి నేస్తం.. హస్తం అని, కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా..? తేల్చుకొని ఓటు వేయాలని అన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం ములుకనూరు లో నిర్వహించిన రోడ్డు షో లో ఆయన ప్రసంగించారు. కరెంటు కోసం అర్ధరాత్రి మళ్లీ పొలాల కాడ పడుకోవాలి..? అలాంటి కాంగ్రెస్ దరిద్రపు పాలన మనకు మళ్ళీ కావాలా..? ధరణిని తొలగించి మళ్లీ పట్వారి విధానం అమలు చేస్తామన్నారు. రాహుల్ గాంధీ, మిగతా2 లో..











# కౌన్ బనేగా ఎమ్మెల్యే..

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్షరం న్యూస్:** సుమారు 2 లక్షల 20 వేల మంది ఓటర్లున్న పెద్దపల్లి నియోజకవర్గం19952 లో ఏర్పడింది. ఈ నియోజక వర్గం లో.పెద్దపల్లి,సుల్తానాబాద్, ఓదెల,జూలపల్లి, కాల్వ శ్రీ రాంపుర్, ఎలిగేడు, 6 మండలాలు ఉన్నాయి, సుల్తానాబాద్ మండల పరిసర ప్రాంతాల్లో,ఇటుక బట్టీలు,రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు తో పాటు భవన నిర్మాణ రంగం కూడ స్పీడంధుకోవడంతో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ముఖ్యంగా హింది భాష రాష్ట్రాల నుంచి వలస కార్మికులతో కిట కిట లాడుతుంటుంది. 2016 అక్టోబరు 11న జరిగిన పునర్వ్యస్థీకరణలో పెద్దపల్లి కొత్త జిల్లాగా ఏర్పడింది. జిల్లా గా రూపాంతరం చెందిన అనంతరం పట్టణ రూపు రేఖలే మారి పోయాయి,రియల్ ఎస్టేట్ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందింది.వెంకటస్వామి, శ్రీపాద రావు,ముకుంద రెడ్డి లాంటి మహా మహులు ఈ జిల్లా నుంచి వచ్చిన వారే. రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గంగా మొదటి నుంచి పేరుంది.

- పెద్దపల్లిలో నాలుగు స్తంభాలాట
- హ్యాట్రిక్‌పై ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురి
- దీటుగా పోటీ ఇస్తున్న చింతకుంట రమణా రావు
- దూకుడుగా దాసరి ఉష ప్రచారం
- బి.జె.పి అభ్యర్థిగా బరిలో దుగ్యాల ప్రదీప్



## ధరణి రద్దు చేస్తామంటే వైకుంఠపాళీ ఆటలో

# పెద్ద పాము మింగినట్టే..




(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వైరా నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, పార్థసారధి రెడ్డి ,వద్దిరాజు రవి చంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు ,ఎమ్మెల్యే రాముల నాయక్ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సభా ప్రాంగణం వద్దకు రాగానే సభా ప్రాంగణం మొత్తం గులాబీ కండలు చేతి బట్టి ఊపుతూ బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గం దళిత బంధు ప్రాజెక్టు చేయాలని దానితోపాటు మరికొన్ని నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ ఇచ్చిన విన్నపంలోని ప్రతి ఒక్కదాన్ని పరిష్కరిస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుఎంతో విలువైనదని అలాంటి ఓటు హక్కుతో నోట్ల కట్ల తో వచ్చే యజమానులకు బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున నోట్ల కట్ల పట్టుకున్నారని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పారుతున్న గోదావరిపై సీతారామ లాంటి ప్రాజెక్టులు నిర్మించాలని ఏర్పాటు చేయాలని గడిచిన 50 సంవత్సరాల్లో కాంగ్రెస్ పాలకులకు ఎందుకు గుర్తు రాలేదని అన్న ప్రశ్నించారు .త్వరలోనే సీతారామ ప్రాజెక్టు పూర్తి అవుతుందని ఈ ప్రాజెక్టు ద్వారా వైరా నియోజకవర్గంలో 40వేల ఎకరాలు సస్యశ్యామలంగా మారతాయని ఖమ్మం జిల్లా ను బంగారం వజ్రం లా తయారు చేస్తామని అన్నారు. వైరా రిజర్వాయర్ లో నీటి శాతం తక్కువగా ఉందని ఎంపీ నామా నాగేశ్వరరావు మదన్ లాల్ అడగడంతో వెంటనే నింపడం జరిగిందని ఇలాంటి విధానం కాంగ్రెస్ పాలనలో సాధ్యం కాదని కేవలం కేసీఆర్ పాలనలోనే సాధ్యమని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలోని ఏన్కూరు జూలూరుపాడు కారేపల్లి మండలాల్లో ఉన్న కరువును విముక్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు .బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైరా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని వైరా నియోజకవర్గ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తున్న బానోతు మదన్ లాల్ ను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎంతో సౌమ్యుడు గుణవంతుడు ప్రజల మధ్య ఉండే మనిషి మదన్ లాల్. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతంగా కొనసాగిద్దం అన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుంది అనే మాటకు నిదర్శనం తెలంగాణ రాష్ట్ర పాలన అన్నారు .వ్యవసాయ రంగ అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతుంది నీటి తీరువాను రద్దు చేయడం రైతుబంధు రైతు బీమా పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు . 7500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పండిన ప్రతి కిందన కొనుగోలు చేయడం జరిగిందన్నారు 3600 కుటుంబాలకు పోడుపట్టాలి ఇచ్చి రైతు బీమా అందించి రైతుబంధు ఇచ్చి పోడు కేసులు ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. వైరా నియోజకవర్గంలో 45 తండాలు పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతు బంధువుని 16 వేలకు, పింఛన్లు 5000 వరకు పెంచడం జరుగుతుందని . 24 గంటల విద్యుత్ సరఫరా రేవంత్ రెడ్డికి అవసరం లేదంట వ్యవసాయ రంగానికి మూడు గంటల కరెంటు చాలా అని అంటున్నారు .మూడు గంటల కరెంటు వ్యవసాయ రంగానికి సరిపోతాదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 30 లక్షల పంపు చెట్లు ఉన్నాయని ఉచిత కరెంట్ అందిస్తున్నామని తెలిపారు కర్ణాటకలో ఐదు గంటలు కరెంటు ఇవ్వడానికే ఆ రాష్ట్రంలో ఇబ్బందులు గురి చేస్తుందని తెలిపారు. సెల్ ఫోన్ మెసేజ్ వస్తుందంటే కేసీఆర్ రైతుబంధు వస్తుందని రైతులు సంతోషపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల ధాన్యం పండుతుందని సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే నాలుగు కోట్ల ధాన్యం పండుతుందని తెలిపారు. మీ కళ్ళ ముందు పుట్టింది బీఆర్ఎస్ పార్టీ మీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు .తెలంగాణ రాకముందు పాలకుల పరిపాలన ఎలా ఉంది తెలంగాణ వచ్చిన తర్వాత ఎలాంటి పరిపాలన కొనసాగుతుంది ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బాగా నరుకుతుండు అని సెటైర్లు వేశారు,పొంగులేటి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ గేటు తాకనీయను అంటానికి వాడెవడు అంటూ ప్రశ్నించారు .నోట్ల కట్టతో వచ్చే వళ్ళకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, హైదరాబాదులో పెద్ద ఎత్తున నోట్ల కాట్లు పట్టుబడుతున్నాయి అన్నారు. మదన్ లాల్ ను బారి మెజారిటీ తో గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసియంస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## కౌన్ బనేగా ఎమ్మెల్యే..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నో ప్రత్యేకతలతో నిండిన పెద్దపల్లి నియోజకవర్గం అంతగా అభివృద్ధి కు నోచుకోలేదంటే అతి శయోక్తి కాదేమో.!జిల్లా లోని సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లు గా అభివర్ణిస్తారు,ఇక్కడి నుంచి జాతీయ,అంతర్జాతీయ స్థాయి క్రీడా కారులు ఎదిగారు,అయినా క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ అంతగా అభివృద్ధి జరగలేదనేది నగ్న సత్యం. కనీసం ఒక వాకింగ్ ట్రాక్ కూడ వేయలేక పోవడం విచారకరం..ఇక రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులకు తోడు బీఎస్పీ అభ్యర్థి కూడా గట్టి పోటీ ఇస్తుండడంతో. ఈ నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికలు ఈ సారి కీలకంగా మారాయి. అందులో భాగంగానే హెూరాహెూరీగా ప్రచారాలు సాగుతున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హ్యాట్రిక్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తుండగా,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు ఎలాగైనా గెలువాలనే పట్టుదల తో ఉన్నారు. దానికి తగినట్లుగా ప్రచారం లో దూసుకు పోతున్నారు. పైగా గతం లో ఓడిపోయిన సానుభూతి తో పాటు ప్రబుత్వ వ్యతిరేకత కూడ కొంత వరకు కాంగ్రెస్ అబ్యర్తి కు తొడయ్యిందని చెప్పవచ్చు. బి.ఎస్.పి. కూడ గట్టి పోటీ ఇచ్చేందుకు రంగం లో చురుగ్గా పావులు కదుపుతుంది. ఇరు పార్టీ అసమ్మతి నేతలను తమ వైపు లాగేసుకుని బి.సి. నినాదం తో బి.సి.ల లో బలపడేందుకు సర్వ శక్తులు ఉపయోగిస్తుంది.

**రెబెల్స్ బెడద:** పెద్దపల్లి నియోజక వర్గం లో టికెట్ ఆశించిన వారి లో ప్రముఖంగా నల్ల మనోహర రెడ్డి,బొద్దుల లక్ష్మణ్ ఉన్నారు, బి.ఆర్.ఎస్ పార్టీ అబ్యర్తుల ప్రకటించడం తో సిట్టింగ్ ఎమ్మెల్యే బొద్దుల లక్ష్మణ్ ను బుజ్జగించడం లో సఫలం అయ్యారు, కానీ నల్ల మనోహర రెడ్డి , ఏకంగా స్వతంత్ర అబ్యర్తి గా నామినేషన్ కూడ వేశారు.ముఖ్య మంత్రి స్వయంగా రంగం లోకి దిగడం తో నామినేషన్ ఉప సంహరించుకుని బి.ఆర్.ఎస్. గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ లో కూడ బి.సి.నినాదానికి తెర లేపిన గంట రాములు యాదవ్,ఈర్ల కొమురయ్య, పార్టీ చింతకుంట విజయ రమణ రావు కు టికెట్ కేటాయించడం తో అసమ్మతి గళం తో పార్టీ ను వీడారు. గంట రాములు యాదవ్ బి.ఆర్.ఎస్. లో చేరగా, ఈర్ల కొమురయ్య బి.ఎస్.పి. కు జై కొట్టారు. గంట రాములు యాదవ్ కు స్వంత పార్టీ క్యాడర్ తో నే వ్యతిరేకత ఎదురయ్యింధి. కాంగ్రెస్ శ్రేణులు నిలదీసిన వీడియో ఒకటి వైరల్ అయ్యింది. పోటా పోటీ గా నాయకుల పార్టీ లు మారడం లాంటివి కూడ జోరుగానే సాగాయి.. కొందరు గోడ దూకి జనాలకు శాకిచ్చారు కూడ. నియోజక వర్గం లో ఓటరు పరంగా చూస్తే దాదాపుగా రెండు లక్షల ఇరవై వేల ఓట్లు అందులో పురుషులు: 1,09,669, మహిళలు: 1,08,599 నియోజక వర్గం లో అత్యధికంగా బి.సి.లు ఉన్నా, రాజకీయంగా అంతగా ఎదగా లేక పోవడం గమనించ దగ్గ విషయం. పార్టీ ల పరంగా ప్రముఖ నాయకులు రాహులు గాందీ. కె.సి.ఆర్. కవిత, నియోజక వర్గం లో సభలు నిర్వహించారు.కుల మత సామాజిక వర్గాల మన్ననలు పొందేందుకు పోటీ లో ఉన్న అబ్యర్తులు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి వారు తమ తమ లెక్కల ప్రకారం గెలుపోటములు బేరీజు వేసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలు వస్తే కానీ ఎవరు ఏ మేరకు సఫలం అయ్యరో తెలుస్తుంది.



(మహమ్మద్ యూసుఫ్ అలీ)

## దారిద్ర్యానికి నేస్తం.. హస్తం..



(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి లకు ఎవసం, ఎద్దు తెల్వదు.. ఉత్తంకుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అంటాడు.. బట్టి ధరణి వద్దు అంటాడు.. ధరణి కావాలా.. దళారులు కావాలా..? ఎట్లున్న తెలంగాణ ఎట్లా అయ్యింది? రైతులకు కడుపునిండా 24 గంటల కరెంటు సాగునీరు ఇంటింటికి తాగునీరు ఆసరా పెన్షన్లు బీడీ కార్మికులకు పెన్షన్లు కల్యాణ లక్ష్మి సాయం ఇలా ఎన్నో మంచి పనులు కేసీఆర్ చేశారు, కాంగ్రెస్ వాళ్లకు ఈ పనులన్నీ కనబడతలేవా..? మళ్లీ మీకెందుకు ఛాన్స్ ఇయ్యాలి..? అని కేటీఆర్ ప్రశ్నించారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు రాగానే సీఎంగా కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆసరా పెన్షన్ల పెంపు, సౌభాగ్య లక్ష్మి పేరిట పెన్షన్లు ఇస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డుల పై జనవరి నుండి సన్న బియ్యం అందిస్తామని,5 బీమా సౌకర్యం, రైతుబంధును ఎకరానికి ఏటా రూ.16 వేల చొప్పున ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తొమ్మిదిన్నర ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఇంకా చేయాల్సిన పనులు ఉన్నాయన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు కెసిఆర్ ను ఏమీ చేయలేరని కేటీఆర్ పేర్కొన్నారు.

### గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మించిన సతీష్ అన్న ను గెలిపించాలి...

హుస్నాబాద్ నియోజవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మించి, రెండు ట్రయల్ రన్స్ పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. త్వరలో కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభించుకుందాం అని పేర్కొన్నారు. సతీష్ అన్న లాంటి మంచి ఎమ్మెల్యే మీకు దొరకడం అదృష్టం అని, హుస్నాబాద్ నియోజకవర్గం లో 2014 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు అభివృద్ధికి రూ .5649 కోట్లు, సంక్షేమానికి రూ .3425 కోట్లు ఖర్చు చేశారని ప్రజలకు వివరించారు .హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన సతీష్ అన్నను మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మీకు ఉందన్నారు. కాంగ్రెసోళు ,, బిజెపి వాళ్లు చెప్పే మాయమాటలు నమ్మొద్దని నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి సతీష్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ ఇనుగాల పెద్దిరెడ్డి, హుస్నాబాద్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జడ్పిటిసి వంగ రవీందర్, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణకు సన్నద్ధం..!

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -22 అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న 7 లక్షల 11 వేల ఓటర్లలో ఇప్పటి వరకు 5 లక్షల 73 వేల ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

జిల్లాలో 98 వేల 348 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 72 వేల 753 ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని అన్నారు. 14 వేల 962 ఓటరు గుర్తింపు కార్డులు నేడు జిల్లాకు చేరుకోనున్నాయని, మిగిలిన ఓటరు గుర్తింపు కార్డులు త్వరలో రానున్నాయని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అదనపు బూత్ స్థాయి అధికారుల బృందాలను ఏర్పాటు చేసి నవంబర్ 27 వరకు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

పెద్దపల్లి జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 2 బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండవ బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ నవంబర్ 24 లోపు పూర్తి చేస్తామని అన్నారు.

పెద్దపల్లిలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, నేటి నుంచి రామగుండం, మంథనిలో సైతం ఇంటి వద్ద నుంచి ఓట్ల సేకరణ ప్రక్రియ ప్రారంభిస్తున్నా మని రెండు రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు.

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 25 నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఇప్పటివరకు జిల్లాలో 21 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం

- హెూంమంత్రి మహమూద్ అలీ



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 22 అక్షరం న్యూస్:** ముస్లిం మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ తెలియజేశారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఎంబి గార్డెన్ లో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు షాదీ ముబారక్ తో నిరుపేద ఆడపిల్లల వివాహానికి చేయూతనందిస్తున్నారన్నారు మైనార్టీ పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ 50ఏళ్లు పరిపాలించినా ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసారని వారి సంక్షేమం కోసం కృషి చేయలేదన్నారు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మైనార్టీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు పెద్దపల్లి లో దాసరి మనోహర్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ముస్లిం మైనారిటీలతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు

## తనిఖీలలో జప్తు చేసిన కోటి 19 లక్షల 97 వేల 360 రూపాయలు విడుదల..

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -22 అక్షరం న్యూస్:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 62 లక్షల 72 వేల 360 రూపాయల్లో, కోటి 19 లక్షల 97 వేల 360 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు కోటి 62 లక్షల 72 వేల 360 రూపాయలు నగదు జప్తు చేసి , సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి కోటి 19 లక్షల 97 వేల 360 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 42 లక్షల 75 వేల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 171 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1475 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జన జాతరలో అశ్వాపురం... రేగాపై పూల వర్షం....

-భారాసలో పెరిగిన ఉత్సాహం...



**భద్రాద్రికొత్తగూడెం, అశ్వాపురం , నవంబర్ 22(అక్షరంన్యూస్):** వేలాదిగా తలలివచ్చిన మీ అభిమానం చూస్తుంటే రేగా కాంతరావు గెలిచినట్లు ఈరోజే ఖరారైందని వచ్చిన జనం కితాబు. గెలిపించండి ఏ సమస్య వచ్చిన మీ గడప దాటకుండా మీకు పెద్ద కొడుకులా అండగా ఉంటా యుద్ధం చేసేవారికి ఆయుధం అందించాలి.నిరంతరం ప్రజల మధ్య ఉండి పనిచేసే నాకు ఓటు వేసి బారీమెజారిటీతో గెలిపించాలని రేగా .అంచనాలకు మించి రేగా ప్రచార రోడ్ షోకు జనం తరలిరావడంతో భారాసలో సర్వత్రా ఆనందం. గెలుపు కాయం అన్నట్లే నియోజకవర్గంలో రేగా ఏ గ్రామానికి వెళ్లినా మంగళహారతులతో స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు.

# విజయరమణారావు బినామి ఆస్తులపై విచారణ జరపించండి

-గత ఎన్నికల అఫిడవిట్లో వివరాలు మాయం..
-రెండు పాన్ కార్డులు ఎలా వచ్చాయి...
-విదేశీ లావాదేవీల వివరాలెందుకు దాచినట్లు..
-ఐటి అధికారులకు మాజీ ఎమ్మెల్యే గోనె ఫిర్యాదు..




**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 22: అక్షరం న్యూస్:** పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు మెడకు ఐటి అధికారుల ఉచ్చు బిగుసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు పేర్కొన్నారు. మేరకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి బినామి ఆస్థులపై విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణా ఆధాయపు పన్నుశాఖా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోనె ప్రకాశరావు మాట్లాడుతూ, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థి తన ఆదాయ, ఆస్థుల, స్థిర చరాస్థి వివరాలను దాచకుండా తెలియజేయాలని నిబంధన ఉన్నదని, దానికి విరుద్ధంగా కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ఎన్నికల అఫిడవిట్లో వివరాలను పొందుపరచలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు పాన్ నంబర్లు కలిగి ఉండటం, ఆస్థుల వివరాలు దాచిపెట్టడం, దొంగదారిన డబ్బులను తరలించడం వంటి విషయలను స్పష్టం చేయలేదన్నారు. ఆదాయ మార్గాలను చూపించకుండా అప్పులను మాత్రమే చూపించాడని, మరి అప్పులెలా చెల్లిస్తారని ప్రశించారు. గత ఎన్నికల్లో పొందుపరిచిన బ్యాంకు ఖాతా వివరాలు ప్రస్తుత ఎన్నికల అఫిడవిట్లో కనిపించడం లేదని, విజయరమణారావు సతీమణి పావని పేరుపై దుబ్బపేటలో రెండెకరాలు వ్యవసాయభూమి ఉన్నట్లు పేర్కొన్న ఆయన చింతకుంట విజయరమణారావు పేరున జర్మనీలో ఉన్న ఆస్తి, ఖాతా వివరాలు పొందుపరచకపోవడం ఎన్నికల కమీషన్, ఆదాయపు పన్ను శాఖలను తప్పుదోవపట్టించినట్లేనని స్పష్టం చేశారు. వివిద దేశాల్లోని బ్యాంకుల్లో సుమారు రూ.80లక్షల 50వేల డాలర్ల మేర లావాదేవీలు జరిపినట్లు ఆధారాలను ఆదాయపుపన్ను శాఖకు సమర్పించినట్లు గోనే తెలిపారు. విదేశీ లావాదేవీలను దాచడం, ఆస్థుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో పొందుపరచకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. సంబందిత అధికారులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరమణారావు బినామి ఆస్థులపై విచారణ జరిపించి ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హుడిగా ప్రకటించాలని తెలంగాణా ఎన్నికల రిటర్నింగ్ అధ్నికారిని కోరారు. బినామి చట్టం కిందా విజయరమణారావుపై కేసులు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఆ పార్టీకి చెందిన నాయకుడే ఫిర్యాదు చేయడం పెద్దపల్లిలో చర్చనీయాంశంగా మారింది. గోనె ఫిర్యాదు మేరకు విజయరమణారావుపై చర్యలు తీసుకున్నట్లయితే ఆ పార్టీకి పెద్దపల్లి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు అధికంగా ఉన్నాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి



- తోకల శ్రీనివాస్‌రెడ్డి.
- దళిత వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తామని బి ఆర్ ఎస్ పార్టీ నమ్మించి మోసం చేశారు.
- రాజేంద్రనగర్ లో బిజెపి పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం ఎమ్మార్పీఎస్ నాయకులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 22/ అక్షరం న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్ లో చట్టం తీసుకురావడానికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం సిద్దంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎస్సీ ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణాలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడంతో పాటు ప్రచారం కూడా చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఇవాళ మైలార్దేవ్ పల్లిలోని తోకల శ్రీనివాస్ రెడ్డికి ఇంటికి వెళ్లి తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణపై మోదీ సర్కార్ స్పష్టమైన హామీ ఇచ్చినందుకు బీజేపీకి, తోకల శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకుల మద్ధతుపై తోకల శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల రిజర్వే షన్ల కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అనితర సాధ్యమని కొనియా డారు. నమ్మిన సిద్ధాంతం కొరకు, ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి 30 ఏళ్లుగా ఎత్తిన జెండా దించకుండా ఉద్యమం చేయడం అసాధారణమైన విషయమని ప్రశంసించారు. ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా ఇతర పార్టీలు మాటలు చెప్పడమే తప్ప చేసిందేమీ లేదన్న ఆయన, ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన హామీ ఇచ్చిన ఒకే ఒక్క పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరైన విషయాన్ని గుర్తు చేసిన తోకల, ఎస్సీ వర్గీకరణపై అతి త్వరలో కమిటీ ఏర్పాటు చేయడమే కాకుండా పార్లమెంటులో బిల్లు పెట్టడానికి కూడా మోదీ సర్కారు సిద్ధమవుతోందన్నారు. మూడు దశాబ్దాల ఎస్సీల కల త్వరలోనే నెరవేరబోతోందన్న తోకల, 57 ఉప కులాల ఆకాంక్షలు సిద్ధించే సమయం ఆసన్నమైందన్నారు. ప్రధాని మోదీ హామీ ఇస్తే వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నఆయన, రామమందిర నిర్మాణం, మహి ళా రిజర్వేషన్ల బిల్లులే ఇందుకు ఉదాహరణ అన్నారు. బీసీ, దళిత సామాజిక వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ బీజేపీ అన్న తోకల, తెలంగాణాలో బీసీ నాయకున్ని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ కూడా బీజేపీ అన్న విష యం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మందకృష్ణ మాదిగ కూడా మోదీపైనే పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారని, పెద్దన్నకు మాదిగ సామాజిక వర్గం పూర్తిస్థాయిలో అండదండగా ఉండాలని కూడా పిలుపునిచ్చారన్నారు. అనంతరం మాట్లాడిన ఎమ్మార్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్ధతుగా విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో దళిత సోదరులపై దాడులు, వేధింపులు పెరిగిపోయాయని మండిపడిన ఎమ్మార్పీ ఎస్ నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గట్టి గుణపాఠం చెప్పి దళిత సామాజిక వర్గం సత్తా ఏంటో చూపిస్తామన్నారు. దళితులు దండోరా కట్టి దండు కడితే ఎలా ఉంటుందో తెలంగాణ సమాజానికి తెలుసన్న ఎమ్మార్పీ ఎస్, తమకు ద్రోహం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఓడించి తీరతా మని శపథం చేస్తామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, బీజేపీ నాయకులు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

# వరి ధాన్యము కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డీపీఎం సరిత

**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 22/అక్షరం న్యూస్:** సంగెం మండలంలోని పల్లారు గూడ గ్రామంలో సంగెం సంఘమేశ్వర మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపనీ లి,, ఆధ్వర్యంలో డీపీఎం సరిత ప్రారంభోత్సవం చేశారు, డీపీఎం సరిత మాట్లాడుతూ రైతులు మధ్యదళారుల చేతుల్లో మోసపోకుండా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- సెర్ప్,సంగెం సంఘమేశ్వర మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపనీ లి,, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లొనే అమ్ముకోవాలని తెలిపారు. తేమ 17 శాతము , తాలు ,మట్టి లేకుండా నాణ్యతా ప్రమాణాలతో మద్దతు ధర ధాన్యము గ్రేడ్ ఏ రకము ? 2203, ధాన్యం సాధారణ రకం ?2183. పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, రైతు ఫోను నంబర్, సెంటర్ కు తేవాలని తెలిపారు..ఎఫ్ పి సి జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎపియం కిషన్, ఎఫ్ పి సి అధ్యక్షురాలు లక్ష్మి ,సీసీ బొజ్జ సురేశ్, ఎఫ్ ఫి సి మేనేజర్ హరికృష్ణ,గ్రామ పంచాయితీ కార్యదర్శి అజయ్, వివోఏలు జన్ను యాకయ్య, వాణి, సరిత, ఎఫ్ ఫి సి సభ్యులు జ్యోతి, విగీత, సృజన, కవిత రైతులు, హమాలీలు, మహిళలు తదితరులు పాల్గొంటారు.



# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 22/అక్షరం న్యూస్:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలదృష్ట్యా,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికలు జరిగేందుకు ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా,హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా,ఎన్నికలను ప్రభావితం చేసే,ప్రజలను ప్రలోభాలకు గురిచేసేమద్యం ,డబ్బు,వస్తువుల అక్రమ రవాణాకు అవకాశంలేకుండా శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన ముందస్తు భద్రత చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలో ఎన్నికల సందర్బంగా అనుమానితులు డబ్బు తరిలించే అవకాశం ఉండటంతో బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్స్,లాడ్జ లను,వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు చేపడుతున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్.,(డిఐజి)తెలిపారు.ఎన్నికలు ముగిసే వరకు ఈ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయ న్నారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిష్పక్షపాతంగా, పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.



# కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రమణారావుకు బ్రహ్మరథం

**- ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన**

**పెద్దపల్లి రూరల్ నవంబర్ 22 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలంలోని, హన్మంతునిపేట,రాంపల్లి, జగన్నాథపురం,వెంకట్రావుపల్లి, మారేడుగొండ, దమన్నాపల్లి, గుర్రంపల్లి కసులపల్లి , తుర్కల మద్దికుట, పాలితం గ్రామాలలో చేసిన పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజ్జన్నకి బ్రహ్మరథం గ్రామాల మహిళలు,గ్రామాల ప్రజలు పట్టారు. ఆయన ఎన్నికల ప్రచారానికి ప్రజలు నుండి విశేష స్పందన లభించింది. పెద్దపల్లి మండలంలోని, హన్మంతుని పేట, రాంపల్లి, జగన్నాథపురం, వెంకట్రావుపల్లి, మారేడుగొండ,దమన్నాపల్లి, గుర్రంపల్లి, కసులపల్లి , తుర్కల మద్దికుట, పలితం గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి,ముఖ్యం మహిళల కోసంమహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల ?2500, కేవలం ?500 కే వంట గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలను స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిందని,దోపిడీ చేసిందని ఆరోపించారు.అలాగే ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ. చింతకుంట విజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కడ్ల శ్రీనివాస్, యట దివ్య రెడ్డి, సందవెన సునిత రాజేందర్,, కటకురి సుధాకర్ రెడ్డి, ఏడల్లి శేంకార్ ప్రభాకర్ రావు,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళాలు మరియు తదితరులు పాల్గొన్నారు.



పెద్దంపేట గ్రామంలో బిఆర్ఎస్ కు భారీ షాక్ ? ? బంగారు తెలంగాణ కాంగ్రెస్ తోనే సాధ్యం?? హస్తం గూటికి చేరిన పలువురు నాయకులు



?? కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 22 అక్షరం న్యూస్: రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో అధికార పార్టీ బిఆర్ఎస్ భారీ షాక్ తగిలింది. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ బోయిని రాజు, గ్రామ మాజీ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ మధునయ్య, వార్డు సభ్యులు న్యాలి రాజు, పెరుగు రాజయ్య, కందుల ఓదెలు , పెరుగు రాజయ్య, కట్ల కొమురయ్య, పోలుదాసరి రాజయ్య కాంగ్రెస్ పార్టీలో చేరగా టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సబ్బని రాజమల్లు, గరిగంటి ఐలయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



ఏనుగు ఘీ%శీ%కరా సభను విజయవంతం చేయాలి .. నేడు పెద్దపల్లిలో బీఎస్పీ అధినేత్రి మాయావతి సభ ...బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ... సభ ఏర్పాట్లను పరిశీలించిన బిఎస్పి నాయకులుపెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 22 అక్షరం న్యూస్బీబహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే ఏనుగు ఘింకర సభ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి బెహేన్ కుమారి మాయావతి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు కావున రేపు మధ్యాహ్నం ఉదయం 11 గంటల నుండి సభ మొదలుకొని ఉన్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ బాల కళ్యాణ్ పంజా, జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి బాబు, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, కోశాధికారి ఎండి.రియాజ్, పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమరయ్య, పెద్దపల్లి మండల జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్ పోతానీ పురుషోత్తం, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఐఈడి బాంబు పేలి గిరిజనుడికి గాయాలు

భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 22ు- పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబు పేలి గిరిజనుడికి గాయాలయ్యాయి. వివరాల లోనికి వెళితే ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా ధర్మవరం గ్రామానికి చెందిన సబ్కా చంద్రయ్య మంగళవారం ఉదయం చేపలకు వల వేయడానికి వెళుతుండగా ఐఈడి పేలుడికి గురై గాయపడ్డాడు. గ్రామస్తులు చంద్రయ్య ను కాటుఫోర్స్ లో తీసుకొని వెళుతుండగా 204 కోబ్రా మరియు 151 బి ఎన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది గమనించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. తరువాత అతన్ని ఎంపీవి లోని పామేడు ఫీల్డ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ అతనికి డాక్టర్ తరుణ్ మాలిక్ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం అతని భద్రాచలం తరలించారు. అక్కడ చంద్రయ్య కుడి కాలును తొలగించారు. ప్రస్తుతం బాధితుడు చికిత్స పొందుతున్నాడు. సకాలంలో స్పందించి

## నకిలీ ఆడియోలతో రసమయి గెలుపును ఎవరు ఆపలేరు



**కరీంనగర్, మానకొండూర్ నవంబర్ 22 (అక్షరం న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం లో మంగళవారం సాయంత్రం నుండి సోషల్ మీడియాలో, కొన్ని చానలలో సర్కులేట్ అవుతున్నన ఆడియో లో తాను రసమయి సంభాషించినట్లు ఆ సంభాషణలో కేసీఆర్ ను బూతులు తిట్టినట్టు వైరల్ అవుతున్న ఆడియో పై దరువు ఎల్లన్న మానకొండూరులో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓ నకిలీ ఫ్యాబ్రికేటెడ్ ఆడియోను సృష్టించి దానిని సోషల్ మీడియా ద్వారా వైరల్ చేస్తూ తన యొక్క విశ్వసనీయతను ప్రతిష్ట లకు భంగం కలిగేటట్లు చేసిన వ్యక్తుల పై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నాడు. రసమయితో తాను ఫోన్లో గత 15 సంవత్సరాల కాలంలో మాట్లాడలేదని కావాలని, ఆడియోను సృష్టించి ప్రచారం చేస్తున్నారని మానకొండూరులో రసమయి గెలుపును ఆపలేరని తన విశ్వసనీయతను దెబ్బతీయలేరని దరువు ఎల్లన్న పేర్కొన్నాడు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



హనుమకొండ/ పరకాల/నవంబర్ 22, అక్షరం న్యూస్. హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయ, నడికూడలో రుద్రమదేవి మహిళా మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏవో శ్రీనివాస్, ఏపీఎం రమాదేవి. వారు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ. 2203, రెండవ రకానికి రూ. 2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి సి రాజు, వివో ఏ ప్రియాంక భాగ్యలక్ష్మి, వనజ, అనసూయ, అనిత ,నడికూడ రుద్రమదేవి మహిళా సమైక్య సంఘం. సిసి జన్ను కుమారస్వామి, స్రవంతి, సంధ్య, లక్ష్మి, కావ్య. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎండి హబీబ్ ఖాన్..**




**జఫర్‌గడ్, నవంబర్22, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎండి హబీబ్ ఖాన్ బుధవారం స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం





**-రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 22/అక్షరం న్యూస్:** ముస్లిం మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ తోనేసాధ్యమని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. బుధవారం గోదావరిఖని మార్కం దేయ కాలనీ బృందవన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. షాదీ ముబారక్ తో నిరుపేద ఆడపిల్లల వివాహానికి చేయూతనందిస్తున్నారన్నరు. మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50ఏళ్లు పరిపాలించినా ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసారని, వారి సంక్షేమం కోసం కృషి చేయలేదన్నారు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మైనార్టీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. రామగుండం నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ముస్లిం మైనారిటీలతో ఆయనకు సత్సంబంధా లు ఉన్నాయన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.

# ప్రజలు బిఆర్ఎస్ వైపు ఉన్నారు...

**- పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 22 అక్షరం న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి విస్తృత ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లి లో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, కెసిఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ అంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్ ,జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు గొడుగు రాజ కొమురయ్య ,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్ , రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య , పిఏసిఎస్ ఛైర్మెన్ లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, మాజీ మార్కెట్ ఛైర్మెన్ లు కొట్టె సుజాత - రవి, రాంచంద్రారెడ్డి, యూత్ మండలాధ్యక్షులు నూనెటి కుమార్,అనుబంధ సంఘాల అధ్యక్షులు మానస, రమేష్,మండల కో ఆప్షన్ ఇబ్రహీం,కన్వీనర్ నరెడ్ల సదయ్య ,సర్పంచ్ లు శ్రీనివాస్, శ్రీదేవి - రాజు ,ఎంపీటీసీ రమాదేవి -రాయమల్లు, సువర్ణ - చంద్రు,కౌసల్య శంకర్,ఉప సర్పంచ్ లు కరుణాకర్ రావు, సాగర్, అల్లం మహేష్ ,మాజీ పిఏసిఎస్ ఛైర్మెన్ కొట్టె సమ్మయ్య,మాజీ సర్పంచ్ లు సారయ్య, మహేందర్, జక్కె రవి ,గొడుగు మల్లేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆదే చంద్రయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, సారంగపాణి,సాగర్ రెడ్డి,శ్రావణ్, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ కొట్టె సంపత్,పులి రాంరెడ్డి ,డైరెక్టర్ నరిగే కుమార్,నాయకులు కుంట శ్రీకాంత్, రాజ కొమురయ్య, గొడుగు స్వామి, దుర్గయ్య,దొమ్మటి రాజేశం,సతీష్, ప్రవీణ్,కారుకూరి సుధాకర్, బోడకుంట పోచాలు, గొర్రె కరుణాకర్, వొల్లాల చిరంజీవి, ప్రభాకర్, నరేష్, చంద్రమౌళి, దేవునూరి రాజయ్య, మేడి రమా - శ్రీనివాస్, కంప శంకర్, ఆదే విజయ్, రాధ, అరవింద్, దర్శనాల రాజనర్సు, మూడెత్తుల శ్రీనివాస్, మూడెత్తుల సదయ్య, జక్కె విష్ణువర్ధన్ గౌడ్, కనకయ్య,మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రచారం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా అత్తాపూర్, తేజస్విని నగర్, శివాజి డివిజన్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్ పక్కన పడి వున్న కుళ్ళిన పండ్ల కూరగాయలను చూసి అవినీతి రాజకీయాలతో రాజేంద్రనగర్ కంపు కొడుతుందన్నారు. ఈ కంపును కడిగిపడేసే సమయం వచ్చిందని మాట్లాడారు. అలాగే గ్యారెంటీ కార్డ్ లో ఉన్న ప్రతీ హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. అనంతరం ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం

- కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి.
- రామగుండం శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 22/అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను ఈనెల 24 తేదీన స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో చేపట్టనున్నట్టు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దశాబ్ది కాలంలోనే కేసీఆర్ సారధ్యంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.అంతేకాకుండా సీఎం కేసీఆర్ సహకారంతో కేటీఆర్ అండదండలతో రామగుండంను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు. స్థానిక బిడ్డగా నా రామగుండం ప్రజల ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచితంగా వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయంతో పాటు సీనియర్ సివిల్ కోర్టు భవనాలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చే రూ.30 కోట్లతో ఐటీ పార్క్ ఫౌండేషన్,102ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.రామగుండంలో అనేక పరిశ్రమలను ఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ కారిడార్ గా మార్చానని అన్నారు. కాంగ్రెస్,బిజెపి నాయకులు డబ్బు సంచులతోఓటర్లను మభ్య పెట్టడానికి వస్తున్నారని, ప్రజలు గమనించాలని అని అన్నారు.అభివృద్ధి కోసం పరితపించే నాయకుని కే ప్రజాలోకం మద్దతు పలకాలని కోరారు.నవంబర్ 30 తేదీన జరిగే ఎన్నికల్లో సమాజాభివృద్ధిని కాంక్షించే నాయకునికి ఉన్నత విలువలు కలిగిన నాయకునికి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.తప్పుడు నిర్ణయం తో ముందుకు సాగితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు.కాగా, జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో 24న నిర్వహించే భారీ సభకు ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి,కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, సర్పంచ్ షేర్ల లక్ష్మీపతి,నాయకులు కౌశిక హరి,,చిప్ప రాజేశం,నడిపెల్లి మురళీధర్ రావు,మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్,,మండ రమేష్ గౌడ్,డాక్టర్ శ్రీహరి,కంది చంద్రయ్య,గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి వివేక్‌కు అమ్ముడుపోయిన వ్యక్తుల పేర్లు ప్రజాకోర్టులో ప్రవేశపెడతాం..

- కేసిఆర్ ను అరేయ్ పేరుతో దూషించాడాన్ని ఖండించిన బిఆర్ఎస్ అభ్యర్థి బాల్కసుమన్
- మంచిర్యాల బిఆర్ఎస్ అభ్యర్థి దివాకర్ రావు ఇంట్లో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం



**మంచిర్యాలబ్యూరో,నవంబరు22, (అక్షరం న్యూస్) :** మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల కాంగ్రెస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామికి అమ్ముడుపోయిన వ్యక్తుల పేర్లను ప్రజా కోర్టులో ప్రవేశపెడతామని బిఆర్ఎస్ చెన్నూరు అభ్యర్థి బాల్క సుమన్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..బీఆర్ఎస్ మంచిర్యాల అభ్యర్థి ఎమ్మెల్యే దివాకర్ స్వగృహంలో బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా మంచిర్యాల బీఆర్ఎస్ అధ్యక్షులు,చెన్నూరు అభ్యర్థి,ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడారు.అయితే తండ్రి లాంటి కెసిఆర్ పై అరేయ్ పేరుతో వివేక్ మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు.ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో చావు నోట్లో తలపెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించి పది సంవత్సరాలు తెలంగాణను పరిపాలించిన కేసీఆర్ పాలన తీరుపై కొనియాడారు.తెలంగాణ ప్రజలను ఏకోన్ముఖంగా ఒక తాటిపై తీసుకువచ్చి 1969లో సాధ్యం కాని తెలంగాణను ఢిల్లీ మెడలు వంచి సాధించారని గుర్తు చేశారు.ఆ నేపథ్యంలోనే వివేక్ కి ఓటమి భయం పట్టుకుందని ఆయిన ఆరోపించారు.అలాగే వివేక్ తండ్రి వెంకటస్వామి మరణించినప్పుడు ఆయన శవాన్ని గాంధీభవన్ కు తీసుకురాకుండా అవమానించారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించడమే కాకుండా ఆయన జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.అలాంటి గొప్ప వ్యక్తిని దూషించడానికి వివేక్ నోరెలా వచ్చిందన్నారు.సోషల్ మీడియాలో కెసిఆర్, బాల్క సుమన్ లపై అడ్డగోలుగా విమర్శిస్తున్నారని ఫేక్ వీడియోలు,మార్ఫింగ్ ఫోటోలతో మాపై దుష్ప్రచారం చేస్తున్నారని అయినా కూడా బిఆర్ఎస్ పార్టీ సంయమనంతో వ్యవహరిస్తున్నాట్లు వెల్లడించారు. వివేక్,అతని కుటుంబ సభ్యులు,ఆయన సొంత మీడియాలో అడ్డగోలుగా ఆరోపణలు చేసినా సహిస్తున్నామని వాటిని ప్రజలు గమనించాలన్నారు.ఆవుల మందమీద తోడేలు గుంపు పడ్డట్టు విశాఖ ఇండస్ట్రీకి చెందిన ఉద్యోగులు,ఆయన మీడియా సంస్థలకు చెందిన ఉద్యోగులు బిఆర్ఎస్ అభ్యర్థులపై విరుచుకుపడుతున్నారని వివరించారు.చెన్నూరు నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా డబ్బు సంచులతో,నోట్ల కట్టలతో బిఆర్ఎస్ పార్టీ లీడర్లను కొంటున్నారని విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ధన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.అయితే దొంగే దొంగ చందంగా వివేక్ పద్ధతి ఓటమి భయంతో దిగజారిపోయి వ్యవహరిస్తున్నాడని ప్రజలపై నమ్మకం లేక లీడర్లను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.విశాఖ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి ఆర్టీజీఎస్ ద్వారా విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కు రూ.8 కోట్లు బదిలీ చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఇటీవల కాలంలో 50 లక్షలను చెన్నూరుకు తరలిస్తూ ఆధారాలతో సహా దొరికిన విశాఖ ఇండస్ట్రీస్ కు చెందిన జూనియర్ ఎగ్జిక్యూటివ్ కంజుల రవి కిషోర్,వెలుగు పత్రిక మార్కెటింగ్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ముదిగంటి ప్రేమ్ కుమార్ లను పోలీసుల అరెస్టు చేసింది వాస్తవం కాదా అన్నారు.నిజంగా తప్పు చేయకపోతే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని వచ్చే ఒకటి రెండు రోజుల్లో లీడర్ల కొనుగోలు వ్యవహారాన్ని ప్రజాక్షేత్రంలో ఉంచుతామన్నారు.బీజేపీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా పబ్లిసిటీ కమిటీ చైర్మన్ గా ఉండి పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ లో చేరినట్లు ఆయన వ్యాఖ్యానించారు.అంతేకాకుండా చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.నియోజకవర్గ ప్రజలు వివేక్ ధన రాజకీయాలను తెప్పి కొట్టాలని కారు గుర్తుకే ఓటెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్,టీబీజీకేఎస్ నాయకులు కింగర్ల మల్లయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదెసత్యం,వ్యవసాయ కమిటీ చైర్మన్ చైర్మన్,పల్లె భూమేష్,అందుగుల శ్రీనివాస్,రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపే మా అడుగు బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 22:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్ దేవనగరం దోసిళ్ళపల్లి పెద్దమిడిసిలేరు చిన్న మిడిసిలేరు బెస్త కొత్తూరు నాయకుల కొత్తూరు ఆంజనేయపురం జంగాలపల్లి కలివేరు తేగడ గొమ్ముగూడెం మేడువాయి పెద్దిపల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగిస్తూన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్న కేసీఆర్ సర్కార్ కి మద్దతు తెలుపుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామాలకు గ్రామాలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. వారికి డాక్టర్ తెల్లం వెంకట్రావ్ పార్టీ కండువా కప్పి సగౌరవంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారంలో తెలం వెంకట్రావ్ కు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు తెలుపుతూ తెలం వెంకట్రావ్ కు మద్దతుగా నిలుస్తున్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోతి కుమార్‌ను సన్మానించిన.. ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషనర్



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్):**రష్యా నుండి మౌంట్ ఎల్బ్రుస్ పర్వతాన్ని ఆధిరో హించిన పెనుబల్లి మండలం సోమ్లా నాయక్ తండా చెందిన బర్మావత్ మోతి కుమార్ నాయక్ కు ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషనర్ ఒడిత్య శంకర్ నాయక్ తన కార్యాలయం నందు కలిసిన సందర్భంగా మోతి కుమారుని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎస్టి కమిషనర్ ఒడిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ గత సంవత్సరం సౌత్ ఆఫ్రికాలోని కిలిం బంజారా పర్వతాన్ని అధిరోహించి. ఈ సంవత్సరం రష్యా లోని మౌంట్ ఎల్బ్రుస్ పర్వతాన్ని అధిరోహించి నందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున అభినందించారు. వారు మాట్లాడుతూ తర్వాత ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రాష్ట్రానికి మన జాతికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఖమ్మం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, శ్యామ్ నాయక్, బాలునాయక్ పాల్గొన్నారు.

## అందరి చూపు రాందాస్ వైపు..

- కొనిజర్ల మండలంలో జోరుగా సాగుతున్న రాందాస్ నాయక్ ప్రచారం..
- రోజురోజుకి రాందాస్ పై పెరుగుతున్న ప్రజాధరణ..



**ఖమ్మం/వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్):** ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్రములో ప్రజలకు మేలు జరుగుతుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. హబుధవారం కొణిజర్ల మండలంలో ఎన్నికల ప్రజారంలో తీగల బంజర, సింగరాయపాలెం పలు గ్రామాలలో ప్రజలను ఉద్దేశంశి మాట్లాడారు. డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం వస్తుందిని. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాల గురించి వివరించారు, 30వ తేదిన జరగబోయే ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే తండాలు అభివృద్ధి చెందాయి
- స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి..




**జఫర్‌గడ్, నవంబర్22, అక్షరంన్యూస్ :** గిరిజనుల అభివృద్ధి కోసం తండాలను ప్రత్యేక గ్రామపంచాయ తీలుగా చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించు కోవాలని తండాలను మరింత అభివృద్ధి చేసుకుందామని స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు.బుధవారం జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని కేజీ తండా, టీబీ తండా, రేగడి తండా, కష్టతండ, శంకర్ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు ఏ రోజు కూడా తండాలను పట్టించుకోలేదని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధి కోసం కెసిఆర్ తండాలను పంచాయతీ లుగా ఏర్పాటు చేశారన్నారు. కెసిఆర్ గిరిజనుల సంక్షేమం కోసం పెద్దపీట వేశారన్నారు. తండాలను మరింత అభివృద్ధి చేసుకోవాలంటే నన్ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, మండల ఇంచార్జ్, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి, సర్పంచ్ భూక్య పార్వతి రవి, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, కడియం ఫౌండేషన్ సభ్యులు భానోత్ రాజేష్ నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించిన

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్22(అక్షరం న్యూస్):** మండల కేంద్రములో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెల్లాలని కార్యకర్తలకు పిలుపినిచ్చారు.నియోజకవర్గం లో కమలం పువ్వు గుర్తుతో మనముందుకు వస్తున్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని అత్యధిక మెజార్టీ తో గెలిపించే బాధ్యత అందరిపైన ఉన్నదని అన్నారు.తెలంగాణ రాష్ట్రములో బీజేపీ ప్రభుత్వం రావాలంటే ప్రతి ఒక్కరు ఒక సైనికులుగా పని చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి సర్పంచ్ వీరమల్ల రవీందర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎంపీటీసీ జంపాల సంతోష్,కూనమాళ్ళ విజయ మొండయ్య,బీజేపీ సీనియర్ నాయకులు గుర్రాల మాధవరెడ్డి,కొలిపాక తిరుపతి,ఎలక్షన్ అసెంబ్లీ ఇంచార్జ్ దివాకర్ రెడ్డి (నాందేడు )మోర్చాల అధ్యక్షులు పెరుమాండ్ల భరద్వాజ్,నెల్లి శ్రీనివాస్, సందుపట్ల రవీందర్ రెడ్డి , పొన్నం మాలతీ,బీజేవైఎం నాయకులు పైడాకుల శ్రీనివాస్,అనుమాండ్ల రాంరెడ్డి, మునిపాలా అశోక్,ఉపసర్పంచ్ పత్తిపాక శ్రీధర్,బూత్ అధ్యక్షులు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దీవన చైతన్య యాత్రలో ప్రజా దీవెనలతో నాయిని రాజేందర్ రెడ్డి





**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :** ప్రజాదీవన యాత్ర లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ 30 వ డివిజన్ లో వడ్డెర కాలని పోచమ్మ గుడి నుండి ప్రారంభమై శ్రీనివాస కాలని హనుమాన్ టెంపుల్, శ్రీనివాస కాలని చర్చి, హయగ్రీవ చారి వాటర్ ట్యాంక్, అంబేద్కర్ నగర్ జనత హాస్పిటల్ వరకు పాద యాత్ర నిర్వహించాడు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ అదాని అంబానీలకు కట్టబడుతున్నది ఈ బిజెపి. గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్ట్ లు చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమ్మే స్తున్నాయి, ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నాడు.యూపీఏ 2 ప్రభుత్వం లో నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు అందుబా టులో ఉండే ప్రయత్నం చేశారు.యూపీఏ దిగిపోయే సమయంలో గ్యాస్ 414, డీజిల్ 55, పెట్రోల్ 71 రూపాయలకు అందుబాటులో ఉంది.చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా ప్రతి రోజు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య మానవుని నడ్డి విరిచిన ఘనత బిజెపి పార్టీదే.టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకీ వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు నిర్వీర్యం చేసింది,అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్య పెట్టింది టి.ఆర్.ఎస్. పార్టీ.తెలంగాణా వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలకు కే.సి.ఆర్.చెసింది ఏమి లేదన్నాడు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదు నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప ఏమీలేదాన్నాడు.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా చేసిందని గొప్పలు చెప్పుకున్న ఈ ప్రభుత్వం మరి ధనిక రాష్ట్రంగా ఉన్న ఈ తెలంగాణలో డెవలప్ మెంట్ నేడు ఏసీడి చార్జీల పేరిట వసూలు చేస్తూ ప్రజలపై భారమెందుకు మోపారు అని ప్రశ్నించ్చాడు.తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇంత వరకు డి ఎస్ సి లేదు,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలలు లేవు. ముఖ్యమంత్రి కెసిఆర్,మున్సిపల్, ఐటి మంత్రి కేటీఆర్ లు వరంగల్ పర్యటన సందర్భాలలో అనేక ఉచిత హామీలిచ్చరు వాటికే మొక్షంలేదు నగరంలో అనేక చోట్ల వేసిన శిలాఫలకాలై ఇప్పటికీ అసంపూర్తిగా దర్శనం ఇస్తున్నాయి.కేంద్రం నుండి సంవత్సరం నికి 300 కోట్లు నిధులు వస్తాయి, అదనంగా రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కేటాయించి వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నాకెసిఆర్ మాటలు నీటి మూటలుగానే ఉన్నాయి.మూడు ప్రాజెక్ట్ ల క్రింద సెలెక్ట్ అయిన వరంగల్ నగరం ఇంకా ఎందుకు అభివృద్ధి చెంద లేదు అని ప్రశ్నించాడు.నిధులు ఉన్న కూడా నిధులను వినియోగించుకొని దద్దమ్మలు ఈ బి ఆర్ ఎస్ నాయకులు,కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్.. అక్కడ మోడీ ఇక్కడ కేడి.. ఇద్దరు ప్రజలను మోసం చేస్తున్నాడు.మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలంటే మనం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలుపిం చుకోవాలని అన్నాడు.ఈ కార్యక్రమలో డివిజన్ అద్యక్షుడు వల్లపు రమేష్ టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు ఏ.. నాగరాజు, రావుల సదానందం.బొంత సారంగం, ప్రొఫెసర్ పాపిరెడ్డి, సేవాదళ్ యాదగిరి పాల్గొన్నారు.

# సైదాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్



**కరీంనగర్/ సైదాపూర్, నవంబర్22 (అక్షరం న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని సైదాపూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు.పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు.ఎన్నికల నేరస్థుల,రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్నీ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్,వాహన తనిఖీలు, నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలని,పాత ఎన్నికల నేరస్థులు,రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో,పటిష్టప్రణాళికతో ారాలన్నారు.మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని,గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు.నిఘా వ్యవస్థను పటిష్ట పరచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు,అక్రమ పంపిణీలను గుర్తించి భాద్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి,ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై,రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలనీ,ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని,జైలు శిక్షకూడా విధించబడుతుందని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని,ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే ప్రయత్నం చేసిన లేదా పాల్పడిన చాలా కఠినంగా వ్యవహ రిస్తా మన్నారు. వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమా వాళిని రాజకీయ పార్టీలకు,వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు.విధుల్లో పక్షపాత వైఖరి ప్రదర్శిం చినా లేదా నిర్లక్ష్యంగా వ్యవహారించినా శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి, హుజురాబాద్ గ్రామీణ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్హెచ్ఓ సబ్ ఇన్స్పెక్టర్ జన్ను ఆరోగ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రిటీష్ వాళ్లకే కాంగ్రెస్ భయపడలే..మోడీకి భయపడుతుందా..?

-ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్22/అక్షరం న్యూస్:-మండలపరిధిలోఅలంపూర్ విత్రమైనది.క్రిష్ణ తుంగభద్ర స్థలం ఇక్కడ ఏమీ జరగింది. దేశం అదే జరుగుతుంది. నాలుగు దినపత్రికల కాంగ్రెస్
భారత దేశం లో పేపర్ల లను జపుత్తి.ఈ దేశంలో రాజ్యాంగం డా బీఆర్ అంబేద్కర్ కాని కాంగ్రెస్ పార్టీ ఉంది. భారత జనత పార్టీ, బీఆర్ఎస్,పార్టీ కలసి కాంగ్రెస్ పార్టీని వోడగట్టిని చూస్తున్నారు కానీ అది జరిగిన పని కాదని. ఇందిరాగాంధీ కేసిఆర్ కి నక్క కు నగలోకనికి అంత తెడ. కాగ్రేంస్ పార్టీ తెలంగాణ రాష్ట్రఇచ్చింది.ఈరోజు సీఎం అయినావు.పార్లమెంటు లోఇద్దరు ఎంపిలు ఒకరు కేసిఆర్ మరో ఎంపి విజయశాంతి తెలంగాణ కోరకు మాట్లాడింది కాని కేసిఆర్ మాత్రం ఫాంహౌస్ లోఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చెస్తాము. తెలంగాణ స్కూల విద్యార్థి తల్లిదండ్రులకు 500000 రూపాయల నరేంద్ర మోదీ కేసిఆర్ ఇద్దరు కలసి కాంగ్రెస్ ను వోడించ్చలని కుట్ర.బ్రిటిష్ వాళ్లకే కాంగ్రెస్ భయపడలే. మోడీకి భయపడుతుందా.?
ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. అయిజ పట్టణ కేంద్రంలో అలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ ఏ. డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం 30ప్లస్ గ్రౌండ్ నందు అలంపూర్ ప్రజా గర్జన సభ నిర్వహించారు. సభ కు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఈ సారి జరిగే ఎన్నికలు అహంకారానికి, ఆత్మ గౌరవానికి జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడ వచ్చే ఫలితం దేశం మొత్తాన్ని ప్రభావితం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు.గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఫామ్ హౌస్‌లో కూర్చొని ఆయన పాలన చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములను కేసీఆర్ లాక్కుంటున్నారు, తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోడీ పగబట్టారన్నారు. భారత దేశ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నివాసాన్ని ఈడీ స్వాధీనం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈడీ దాడులు చేసి దేశంతో పాటు తెలంగాణ ప్రజలను భయపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కానీ మోడీకి, బీజేపీకి కాంగ్రెస్ పార్టీ భయపడదని తేల్చి చెప్పారు. బ్రిటిష్ వాళ్లకే కాంగ్రెస్ భయపడలే.. అలాంటిది మోడీకి భయపడుతుందా అని ప్రశ్నించారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ మంగళవారం రాహుల్, సోనియా గాంధీల ఆస్తులను జప్తు చేసిన విషయం తెలిసిందే అని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో తనను గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తానని, అవినీతి రహిత పాలన అందిస్తానని, ఇసుక మాఫియా కు అడ్డు వేస్తానని, మట్టి మాఫియాను పూర్తిగా నిర్మూలిస్తానని తెలిపారు. నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్దే కానీ ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. అలంపూర్ లో 100 పడకల ఆసుపత్రి జీవో నా హయాంలో తెచ్చానని, శాంతినగర్ లో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశానని, అలాగే గురుకులాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తరువాత తుమ్మిళ రిజర్వాయర్ ను సంవత్సరం లోపు పూర్తి చేస్తానని సభాముఖంగా తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కువగా వున్న బోయ సామాజిక వర్గాన్ని ఎస్టీ లో చేర్చే పూర్తి బాధ్యత తనదేనన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మాణిక్ రావు టాక్రే,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, విజయశాంతి,మంద జగన్నాథం, చిన్న రెడ్డి, మల్లు రవి, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరావు, కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి మాస్టర్ షేక్షవాలి,సురేష్,మద్దిలేటి, వడ్డేపల్లి జెడ్పీటిసి కాశపోగు రాజు,మధు,పాండురంగ,మైనర్ బాబు,శంబశివుడు, బస్వరాజు,వర్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికార దాహంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి..

- కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఇక్కడికి రావాలి..
- డిసెంబర్ మూడు తర్వాత కాంగ్రెస్,బిజెపిల అడ్రస్ తెలంగాణలో గల్లంతు.
- నియోజకవర్గంలో ఊర్ల పేర్లు తెలవని ప్యారాషుట్ నాయకులు వచ్చిండ్లు..
- బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 22, అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని పరకాల పట్టణం 4,16,3,17,18,19,20 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముసలమ్మకు అండగా నిలిచి పెద్ద కొడుకైన కేసీఆర్ ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలని కొనియాడారు. దేశంలో ఏ సర్వే చేపించిన కేసీఆర్ సంక్షేమ పథకాలు, తెలంగాణ రాష్ట్ర పల్లెళ్లు, పట్టణాలు మొదటి స్థానంలో ఉంటున్నాయని అన్నారు. పరకాలలో ఒక్కసారి పోటీ చేసిన వారు మళ్ళీ నియోజకవర్గంలో కనిపించడం లేదని,ఇప్పుడు మళ్లీ నియోజకవర్గంలో ఊర్ల పేర్లు తెలవని ప్యారాషుట్ నాయకులు మళ్లీ వచ్చారని, వారు పరకాల ప్రజలకు ఏం చేశారో చెప్పి ఓట్లడగాలని అన్నారు.అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఆగం కావద్దని, ఆలోచించాలని అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలని కోరారు. ప్రజలు బాగుంటే చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ గృహలక్ష్మి బిల్లులు, రైతుబంధు డబ్బులు, సంక్షేమ పథకాలు ఆపాలని ఎన్నికల కమిషన్ కో లేఖ రాసింది ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజల బాగుండాలనే ఆలోచన కాంగ్రెసోళ్లకు ఉంటే ఎన్నికల కమిషన్ కి లేఖ ఎందుకిచ్చారని ఓట్లకొచ్చిన ఆ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా కట్టిన ఇళ్లకు డబ్బులు చెల్లిస్తామని అన్నారు. ఇక బీజేపీ వాళ్ళేమో మనల్ని నూకలు తినమని అంటున్నారని, మనం పండించిన పంట, మనం సంపాదించిన సంపద మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకే దక్కాలని, బీజేపీ గుజరాతిలకు కాదని, డిల్లీ వాళ్లకు కాదని అన్నారు. 60 ఎండ్లు అధికారం ఇస్తే ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్క సారి అవకాశం ఇవ్వండని కల్లబొల్లి మాటలు నమ్మి మోసోవద్దని సూచించారు. దమ్ముంటే కాంగ్రెస్ , బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఇక్కడికి రావాలని అన్నారు. అధికార దాహంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు ఆ పార్టీలకు బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న బి.ఆర్.ఎస్.పార్టీకి ప్రజల మద్దతు ఉందని మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. మొదటి ఈవీఎం బాక్స్ లో మూడోవ నెంబర్ మీద కారు గుర్తు నా ఫోటో ఉంటుందని అది చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ‘5 లక్షల కేసీఆర్ భీమా ‘, రూ.400లకే వంట గ్యాస్ సిలెండర్, ఆసరా పెన్షన్లు 5016కు పెంపు, మహిళలకు ప్రతి నెల 3000 భృతి,పేదలకు ఇండ్ల స్తలాలు, అసైన్డ్ భూములను ఆక్షలు ఎత్తివేత, అనాధ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, రైతుబందు ఎకరాకు 16000,ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ, దివ్యాంగులకు 6016 ల పెన్షన్,ఆరోగ్య శ్రీ పరిమితి 15లక్షలకు పెంపు, మైనార్టీ సంక్షేమం మరింత పెంపు, స్వశక్తి మహిళ గ్రూపులకు భవనాలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాల ఏర్పాటు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు జోరును ఎవరు ఆపలేరు...

- ఎంపీటీసీ గుజ్జునూరి రాజు...



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 22/అక్షరం న్యూస్:**మూడోసారి తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోబోతున్నామని ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకొండపల్లి ఎంపీటీసీ గుజ్జునూరి రాజు అన్నారు.బుధవారం నాడు మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి భానోత్ శంకర్ నాయక్ ను గెలుపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముచ్చటగా మూడోసారి మానుకోట అభివృద్ధి ప్రదాత బానోత్ శంకర్ నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమానంగా ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు.ప్రజలను ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు.తెలంగాణ రాకముందు వ్యవసాయానికి కరెంటు,సాగు,తాగునీరు,పనులు లేక పస్తులుండలేక జీవనోపాధి కోసం వలస వెళ్లిన పరిస్థితిని ఆయన గుర్తు చేశారు.కానీ,తెలంగాణ సాధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నేడు 24 గంటల కరెంటు,సాగు,తాగునీరు,ఉపాధి కల్పిస్తూ తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు.ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తూ,రైతులను రాజును చేశారని తెలిపారు.దీంతో వలస వెళ్లిన ప్రజలు తిరిగి వచ్చి సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని,అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు.ఎన్నికల ముందు ఊకదంపుడు ఉపన్యాసాలు,అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ గ్రామాల్లో ప్రచారం కోసం వచ్చే పార్టీలను తమ పాలనలో తెలంగాణకు ఏమి ఒరగబెట్టారో నిలదీయాలని పేర్కొన్నారు.ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని తెలిపారు.మానుకోట గడ్డ శంకర్ నాయక్ అడ్డా అని బిఆర్ఎస్ పార్టీ గెలుపు తద్యమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎల్పీ నేత భట్టి విక్రమార్కతో కలిసి ప్రచారం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్

- కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్ష కోట్లు స్వాహా చేశారు
- రాజేంద్రనగర్ అభివృద్ధి చెందలేదు
- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 22/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ ఎన్నికల ప్రచారంలో మాస్ లీడర్, కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ దూసుకుపోతున్నారు. ప్రత్యర్థులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నకొద్దీ జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలను రంగంలోకి దింపి ప్రచారం చేయిస్తున్నారు. అత్తాపూర్ రోడ్ షోలో సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్కతో కలిసి ప్రజల మద్దతు కోరారు. అశేష జనవాహిని నడుమ భట్టి విక్రమార్క ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ గ్యారెంటీలతో అందరికి మేలు జరుగుతుందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు అవకాశమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ అభ్యర్థికి సిఎం పదవి కట్టబెట్టడమే బీజేపీ లక్ష్యం

- స్టేషన్ ఘనాపూర్ బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరంన్యూస్) నవంబరు 22:** తెలంగాణను వ్యతిరేకించిన సమైఖ్యవాది కడియం శ్రీహరిని అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని స్టేషన్ ఘనాపూర్ బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంచనపల్లి. గబ్బెట, కోడూరు. రామన్నగూడెం, కన్నాయిపల్లి. భాంజీపేట.శ్రీమన్నారయణపురం.ఎల్లారెడ్డిగూడెం, నిడిగొండ గ్రామాలలో బుధవారం బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు విస్తృత%శీ%గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొమ్మొకరిది.. సోకకరిది.. అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో చేస్తుందని ఆయన అన్నారు, రాష్ట్రంలో గడిల పాలనకు చరమగీతం పడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించిన కడియం ను ప్రజలు గుర్తించి, తెలంగాణ ఉద్యమకారుడైన నాకు ఓటు వేసి గెలిపించాలన్నారు, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో బిజెపి ఆయన అవసరమని ఆయన అన్నారు, ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ అభ్యర్థి సీఎం చేస్తానన్న ప్రధాని నరేంద్ర మోడీ మాట ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, నియోజవర్గంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,మంద వెంకటేశం, కావటి ముత్యాలు, వల్లాల వెంకటేష్,ఉపేందర్, కల్వగురి ప్రభాకర్, రంగు రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికే మా మద్దతు...



**మెదక్, బ్యూరో, హత్నూర ,నవంబర్,22( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికే మా మద్దతు గెలుపు కొరకు మా వంతు క్షయ శక్తులతో పనిచేస్తామని దీమా వ్యక్తం చేస్తూ జై తెలంగాణ జై జై కెసిఆర్ జై మదన్ రెడ్డి సునీత లక్ష్మారెడ్డి గారి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల మైనారిటీ మాజీ అధ్యక్షుడు హబీబ్ బాబా దౌల్తాబాద్ వార్డ్ సభ్యులు ఎండి గౌస్ మండల యువత ఉపాధ్యక్షులు రఫీషా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరీం ఎండి హబీబ్ ఎండి సైదాత్ ఎండి ఎండి సోహెల్ ఎండి షబ్బీర్ ఎండిసమీర్ సలీం అజారుద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా తరహాలోని చేనేత భీమా

- ప్రపంచంలోనే అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్
- జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు తట్టే మహేష్

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్22/అక్షరం న్యూస్:** మండల పరిధిలో రైతు బీమా తరహాలోని చేనేత భీమా ప్రపంచంలోనే అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ 45 సంవత్సరాలకే పెన్షన్ వర్తించేటట్టు ప్రభుత్వం ఆలోచన చేయాలి. గతంలో గత ప్రభుత్వాలు గత పాలకులు ఏమాత్రం కూడా చేనేత కార్మికులను స్థితిగతుల గురించి బతుకు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారిని ఎన్నికల సమయంలో ఓటు వేసి యంత్రాలకు మాత్రమే ఉపయోగించుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సీఎం కేసీఆర్ చేనేత కార్మికుల సిద్దిపేట జిల్లా గురించి తెలుసుకొని వారికి అండగా నిలవడం జరిగిందని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు తట్టే మహేష్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు తట్టే మహేష్ మాట్లాడుతూ అదేవిధంగా మంత్రి కేటీఆర్ చేనేత కార్మికుల శాఖ మంత్రి కావడంతో చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తూ వారికి ప్రతి ఒక్కరు జిఓ ట్యాగ్ను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం నుండి వారికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను చేనేత కార్మికుల కావలసిన ముడి సరుకులను



అందించడం జరుగుతుంది. కాల్ చేనేత కార్మికులను కలను ప్రోత్సహిస్తూ బతుకమ్మ పండుగ సందర్భంగా వివిధ రకాల డిజైన్లతో చేనేత కార్మికుల చీరలను తయారు చేయించి రాష్ట్రంలోని ఆడపడుచులకు పంపిణీ చేశారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు జీఎస్టీ రూపంలో దోపిడీ చేయడం జరుగుతుందని తెలిపారు. మరియు గద్వాలలో చేనేత కార్మికుల చీరలు ఎంతో ప్రసిద్ధి చెందిన గద్వాల చీరలు అంటే ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన గద్వాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినది చేనేత కార్మికుల చీరలు వివిధ ప్రాంతాల నుండి గద్వాల కొచ్చి చీరలు కొంటారు ఈ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ జియో టాగ్ ను తీసుకోవాలి గతంలో తక్కువ జియో బ్యాగులు ఉండేది ఇప్పుడు మూడు నాలుగు వేల మంది జిఓ ట్యాగులను పొందడం జరిగింది ప్రతి ఒక్కరికి జియో బ్యాగున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి త్రిప్ పండును అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు కొత్తగా మిషిన్లు ప్రస్తుత ఆధునికరమైన పరిస్థితిలకు అనుకూలంగా మిషన్ రావడం జరిగింది త్వరలోనే వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అంది చాలని కోరుతున్నాం. రైతులకు రైతు బీమా ఏ విధంగా ప్రభుత్వం అందిస్తుందో అదేవిధంగా చేనేత కార్మికులు అనుకోని సంఘటనలో చేనేత కార్మికులు మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలచడానికి సీఎం కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి చేనేత బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఐదు లక్షల రూపాయలు చేనేత కార్మికుల కుటుంబానికి అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ ని గర్వంగా ఉంది. గద్వాల చేనేత పార్కులను కేంద్ర ప్రభుత్వం కేవలం చేనేత కార్మికులు అక్కడ మగ్గాలు మేసి రంగులు వేసి ఇంటికి వచ్చి విధంగా షరతులు వర్తించే విధంగా ప్రక్రియ ఏర్పాటు చేయడం దీనివల్ల ఇబ్బంది రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ల జరిగింది. ప్రభుత్వం స్థానికులంగా స్పందించి చేనేత పార్క్ ను కూడా త్వరలో పక్కనే మగ్గాలు పైన ఇల్లును ఏర్పాటు చేసి అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలతో అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆయనకు కొనియాడారు. భవిష్యత్తులో చేనేత కార్మికులకు అన్ని విధాల తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు అని వారు తెలిపారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం

- కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

రామగుండం శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 22/అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను ఈనెల 24 తేదీన స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో చేపట్టనున్నట్టు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దశాబ్ది కాలంలోనే కేసీఆర్ సారధ్యంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.అంతేకాకుండా సీఎం కేసీఆర్ సహకారంతో కేటీఆర్ అండదండలతో రామగుండంను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు. స్థానిక బిడ్డగా నా రామగుండం ప్రజల ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచితంగా వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందని చెప్పారు.అంతేకాకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయంతో పాటు సీనియర్ సివిల్ కోర్టు భవనాల ను సైతం ఏర్పాటు చేయడం




జరిగిందన్నారు.స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చే రూ.30 కోట్లతో ఐటీ పార్క్ ఫౌండేషన్,102ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.రామగుండంలో అనేక పరిశ్రమలనుఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ కారిడార్ గా మార్చానని అన్నారు. కాంగ్రెస్,బిజెపి నాయకులు డబ్బు సంచులతోఓటర్లను మభ్య పెట్టడానికి వస్తున్నారని,ప్రజలు గమనించాలని అని అన్నారు.అభివృద్ధి కోసం పరితపించే నాయకుని కే ప్రజాలోకం మద్దతు పలకాలని కోరారు.నవంబర్ 30 తేదీన జరిగే ఎన్నికల్లో సమాజాభివృద్ధిని కాంక్షించే నాయకునికి ఉన్నత విలువలు కలిగిన నాయకునికి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.తప్పుడు నిర్ణయం తో ముందుకు సాగితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు.కాగా, జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో 24న నిర్వహించే భారీ సభకు ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి,కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, సర్పంచ్ షేర్ల లక్ష్మీపతి,నాయకులు కౌశిక హరి,,చిప్ప రాజేశం,నడిపెల్లి మురళీధర్ రావు,మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్,,మంద రమేష్ గౌడ్,డాక్టర్ శ్రీహరి,కంది చంద్రయ్య,గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్నూరలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికీ మంచి స్పందన...

**మెదక్, బ్యూరో, హత్నూర ,నవంబర్, 22( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని మండల కేంద్రం హత్నూ ర లో నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని గడప గడప ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీ తోటి గెలిపించాలని భారీ ఎత్తున గడపగడపకు సునీత లక్ష్మారెడ్డి కోడలు ప్రచారం నిర్వహించారు వారికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు మండల వైస్ ఎంపీపీ లక్ష్మీ రవి కుమార్ పిఎసిఎస్ డైరెక్టర్ గుండా రాములు మైనారిటీ నాయకులు మేరాజ్ నరేందర్ రవీందర్ సాబేర్ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దళితుల సంఘీభావ సమావేశంలో పాల్గొన్న బీజేపీ యువనేత గంట రవికుమార్

**వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :** ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మాదాసి రాజు అధ్యక్షత న నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు గెలుపును కాంక్షిస్తూ దళితుల సంఘీభావ సమావేశం లో పాల్గొన్న బీజేపీ నేత గంట రవికుమార్. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు ప్రకటించడం హర్షనీయమని ఆనందం వ్యక్తం చేశాడు. మూడు దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్న ఉద్యమం సరైనదేనని, వారి ఆకాంక్ష నెరవేరుస్తామని ప్రధాని హామీ ఇవ్వడంపై ఆనందం వ్యక్తం చేశాడు. దళిత వర్గీకరణ కోసం మంద క్రిష్ణ మాదిగ నేతృత్వంలో దళితులు మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నారని, వారి ఆకాంక్ష నేరవేరుస్తానని ప్రధాని ప్రకటించడంతో దళితులకు శుభాకంక్షలు తెలియజేశాడు. మాదిగ ఉపకులాల ఉద్యమానికి బీజేపీ తో పాటు కేంద్ర ప్రభుత్వం



తరుపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నాడు. బిజెపి ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని చెప్పాడు. దళితులు, గిరిజనులు, ఇతర అనగారిన వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యమన్నాడు. తెలంగాణలో దళితులకు బీఆర్ఎస్ తీరని అన్యాయం చేసిందని అన్నాడు. కేసీఆర్ మంత్రి వర్గంలో ఒక్క దళిత మంత్రి కూడా లేరన్నాడు. అధికారం చేపట్టిన మొదటిరోజే దళిత ముఖ్యమంత్రి హామీని తొక్కేశారని, సిఎం కుర్చీలో కేసీఆర్ నే కూర్చుని దళితులను మోసం చేశారని అన్నాడు. దళిత బందు పేరిట బిఆర్ఎస్ నాయకులు వారి, వారి పార్టీ అనుచరులకు మాత్రమే ఇప్పించుకున్నారని, అర్హులైన పేద దళితులకు ఆ పథకం ఎవ్వరికీ రాలేదన్నాడు. దళితులకు మూడెకరాల భూమి అని దళితులకు మోసం చేశారన్నాడు. కాంగ్రెస్ పార్టీ దళితులను ఎన్నోరకాలుగా అవమానపర్చిందని, అంబేద్కర్ ను రెండు సార్లు ఎన్నికల్లో ఓడించిందని తెలిపాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వలేదని, బిజెపి అధికారంలోకి వచ్చాకే భారతరత్న ఇచ్చిందని గుర్తు చేశాడు. బిజెపి దళితుల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ అని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లాగ దళితులను అవసరాలకు వాడుకొని వదిలేసే బీజేపీ పార్టీ కాదని అన్నారు.

# ప్రజా ఆకాంక్షకు అనుగుణంగానే సీఎం కేసీఆర్ పాలన





**- 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు, ఆత్మహత్యలు**
**- సీఎం కేసీఆర్ సంక్షేమ ప్రతి గడపకు చేరువ**
**- మూడేళ్ల కాలంలోనే రామగుండమును ఇతర నియోజకవర్గాలకు దీటుగా తీర్చిదిద్దా**
**- అధికార దాహం కోసం వస్తున్న నాయకులను తరిమికొట్టండి**
**- అభివృద్ధిని చూసి ఓటేయండి**
**- రామగుండం శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటిచందర్**

**గోదావరిఖని, /పెద్దపల్లి/నవంబర్ 22/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను కొనసాగిస్తున్నారని రామగుండం శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018లో గెలిచిన తర్వాత,కరోనాతో రెండేళ్ల పాటు రామగుండంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఆ తర్వాత కోట్లాది రూపాయలతో అభివృద్ధిని ఆపకుండా రామగుండం ఇతర నియోజకవర్గాలకు దీటుగా తీర్చిదిద్దానని అన్నారు. అభివృద్ధి సంక్షేమ విషయంలో ఏనాడు కూడా మడమ తిప్పలేదని ఆయన తెలిపారు. రామగుండం అభివృద్ధి కోసం నిరంతరంగ కృషి చేశానని ఆయన అన్నారు. 55యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలతో ప్రజల జీవనం ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతాన్ని చీకటి అలముకుందని అన్నారు. మహా నాయకుడు కేసీఆర్ గారి సారథ్యంలో రాష్ట్రము ఏర్పడ్డాక కేవలం పదేళ్ల కాలంలోనే రాష్ట్రం దేశంలోని అగ్రగామిగా నిలిచింది అన్నారు. నిరుపేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్ర రైతాంగంలో కొత్త ఆశలు చిగురించాయని అన్నారు. రూ. 200 ఉన్న పెన్షన్ను రూ. 2000కు పెంచి వికలాంగులకు,వృద్ధులకు,వితంతువులకు ఆర్థిక మనోధైర్యాన్ని నింపారని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. మంచి ప్రభుత్వానికి గొప్ప నాయకునికి రాష్ట్ర ప్రజలు ఎప్పుడు అండగా నిలుస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా కేసీఆర్ గారు.. ప్రతి సమస్య పరిష్కారానికి సంక్షేమ పథకాన్ని జోడించి అమలు చేశారని అన్నారు. ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు,రైతు బీమా,దళిత బంధు,బీసీ బందు అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా రాబోయే కాలంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలను మెరుగుపరిచి అమలు చేయడానికి సిద్ధంగా కెసిఆర్ ఉన్నారని అన్నారు. ఎన్నికల టూరిస్ట్ గా పిలువబడే కాంగ్రెస్,బిజెపి నాయకులు అధికార దాహం కోసం పరితపిస్తున్నారు తప్ప ప్రజాసంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. డబ్బు సంచులతో వస్తున్న ఆయా పార్టీ నాయకులను తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా గత ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో గెలిచిన నేను మీ ఆరోగ్య సంరక్షణ కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండంలో ఏర్పాటు చేశానని అన్నారు. ఈ కళాశాలతో నిరుపేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ మన ఆడబిడ్డల సంక్షేమం కోసం ఆరోగ్య మహిళ పథకాన్ని చేపట్టారని,ప్రతి మంగళవారం శరీరంలో చిన్న ఆరోగ్య సమస్య ఉన్న స్థానిక ప్రభుత్వా సుపత్రికి వెళ్లి వైద్య చికిత్స చేయించుకోవాలని కోరారు. గత పాలకుల కంటే గత మూడేళ్ల కాలంలోనే రామగుండం అన్ని విధాలు అభివృద్ధి చేశానని అన్నారు. అదేవిధంగా పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు దత్తత తీసుకుంటానని ఇచ్చిన హామీతో రాబోయే కాలంలో రామగుండం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. రామగుండం ను ఇండస్ట్రియల్ కారిడారిగా,టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమం కోసం ఎవరు పని చేస్తున్నారో ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇంతటి గొప్ప పాలన అందించిన సీఎం కేసీఆర్ కి నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే చందర్ కోరారు. అనంతరం ఎమ్మెల్యే చందర్ ఇంటింటికి ప్రచారం చేపడుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్,కార్పొరేటర్లు దుబాసి లలిత, నాయకులు దుబాసి మల్లేష్,నడిపల్లి మురళీధర్ రావు పిటి స్వామి,నూతి తిరుపతి,పానుగంటి స్వామి, కాంపెల్లి సతీష్,జాహీద్ బేగ్,గాలి లింగయ్య,రాచకొండ కోటేశ్వర్లు,శ్రీనివాస్,రవి,యాకూబ్ పాషా,గుర్రం పద్మ, నూతి సత్యవతి,మంజుల,రాజశేఖర్,బైరి శీను, సీతారాం,ఆడెపు రమేష్,కనకయ్య,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,బీజేపీల కుట్రలను తిప్పి కొట్టాలి

**- ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి జ్యోతి**



**హనుమకొండ/ ఆత్మకూరు, నవంబర్ 22,అక్షరం న్యూస్:** జరిగిన అభివృద్ధిని చూడండి. బీఆర్ఎస్ను గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని పరకాల టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో గడపగడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ... తెలంగాణ రాకముందు పరకాల నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉండేవి ఇప్పుడు ఎలా ఉన్నాయో గమనించాలన్నారు. పదేళ్లలో పరకాల రూపురేఖలు మార్చి గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్ పాలనలో పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గ్రామాలలో తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకులను నిలదీయాలన్నారు. వారు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు ప్రశ్నించాలన్నారు. బిజెపి కాంగ్రెస్ నాయకుల మాటలు మోసపోయి గోస పడోద్దన్నారు. అంతకుముందు గ్రామంలోని శివాలయంలో, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మమత రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్, స్థానిక సర్పంచ్ అర్షం బలరాం, పెంచికలపేట సర్పంచ్ కోరే రజీత రమేష్, ఏఎంసి డైరెక్టర్ కాకాని శ్రీధర్, యువ నాయకుడు మధుకర్, విజయ్ ,రాజేష్ గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ బిడ్డగా మీ ముందుకు వస్తున్న..

**- ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని కాపాడుతా అభివృద్ధి చేస్తా**
**- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్22(అక్షరం న్యూస్):** తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ బిడ్డగా మీ ముందుకు వస్తున్న. ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని నేను కాపాడుతా,అభివృద్ధి చేస్తానని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్.అన్నారు. బుదవారం ప్రచారం కార్యక్రమం లో భాగంగా పొన్నం ప్రభాకర్ మండలం లోని వెన్నంపల్లి,లస్మన్నపల్లి,అరేపల్లి,బూడిదపల్లి,సోమారం, గేర్రేపల్లె, ఎక్లాస్పూర్,దుద్దేనపల్లి, వెనుకేపల్లి,సైదాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరీవర్చబోయే ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రభాకర్ ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూపాయలు 2500 ఇవ్వడం జరుగుతుందని,500లకే గ్యాస్ సిలిండర్,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూపాటలు 2500 ఇవ్వడం జరుగుతుందని,మ హిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం,గృహ జ్యోతి,యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూపాయలు ఐదు లక్షల సాయం చేస్తుందని తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవులు, మండల పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్,మాజీ జడ్పీటిసి గుండవరపు శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య,ఎలబోతారం ఎంపిటిసి చాంద్ పాషా, మల్లయ్య,మాజీ సర్పంచ్ పోగు రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు,రాజ్ కుమార్,సనత్ రెడ్డి,రాజు,మహేందర్ రెడ్డి,తిరుపతి,అశోక్,సందీప్,పలు గ్రామాల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.